VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 212 | విజయవాడ 9—11—74 శనివారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

భారత్ - పాక్ లమధ్య సత్ సంబంధాలకు చైనా అడ్డంకి

మాస్కో, నవంబరు

భారత్ - పాక్‌లమధ్య సాధారణ సంబంధాలు అభివృద్ధి కావాలని చైనా కోరుకోవటంలేదని సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ వ్యాఖ్యానించింది

ఆసియాలో తన పెత్తనం సాగటానికి భారత ఉపఖండంలో సుస్థిర శాంతిని కోరటంలేదని వ్యాఖ్యాత పెర్గిబులాత్సెవ్ అన్నాడు

ఇదీ లోకం

"మహాత్ముని సిద్ధాంతాలను మనం మరచి పోకుండా ప్రజలకుపదేశించాలి ఆచరణ విషయం మనోకెందుకూ ?"

రు. 2 లక్షల 67 వేల బంగారం నగల పట్టివేత

వరంగల్, నవంబర్ 7

వరంగల్, డోర్నకల్, అనంతారంలో యిద్దరు వడ్డీ వ్యాపారుల గృహాలపై అధికార్లు జరిపిన దాడుల్లో రు॥ లక్షల 67 వేల విలువగల 617 కిలోల బంగారు నగలు స్వాధీనపర్చుకున్నారు

అక్టోబర్ 29, నవంబర్ 6 మధ్యలో కేంద్ర ఎక్సైజ్ విభాగం ఈదాడులు జరిపిందని అధికార ప్రతినిధి నేడిక్కడ చెప్పారు. ఖమ్మంబాదాబాద్, హైదరాబాద్ లలో బ్యాంక్‌లాకర్లను కూడా తనిఖీ చేసారు

రు. 40 వేల బట్టలు, విస్కీబుడ్లు స్వాధీనం

విశాఖపట్నం, నవంబర్ 7

జపాన్‌లో తయారైన బట్టలు, విస్కీ బుడ్లు, ఫారిన్‌బ్యాటరీలు, టేపురికార్డర్లు నిన్న ఇక్కడ ఒక నౌక నుండి స్వాధీనం చేసుకున్నారు.

కస్టమ్స్, ఎంటరిటెన్మెంట్ యూనిట్ స్వాధీనం చేసుకున్న ఈ వస్తువుల విలువ రు 40 వేలు. ప్రస్తుతం నిర్బంధంలో ఉన్నయిద్దరు స్మగ్లర్లకోసం తీసుకురాబడిన ఈ సరుకు నౌక మెస్‌గదిలో దాచ బడింది

కేంద్రస్థాయిలో యం.పి.ల ద్వారా రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కృషి

పత్రికా సమావేశంలో శ్రీ రంగారెడ్డి వివరణ

హైద్రాబాద్, నవంబరు 8

రాష్ట్రం ఎదుర్కొంటున్న ఎలా సమస్యలను కేంద్రానికి తెలియజేయటానికి ఆ సమస్యలను పార్లమెంటులో లేవనెత్తటానికి గాను రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులకు సమస్యల పూర్వాపరాలను తెలియజేశామని ఆర్థిక సమాచార శాఖ మంత్రి శ్రీ పి రంగారెడ్డి నేడు యిక్కడ పత్రికల వారికి చెప్పారు

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు, యితర రాష్ట్రాలలోని తెలుగు మాట్లాడే ప్రజలకు వినియోగపడే విధంగా ఆకాశవాణి ప్రసార సౌకర్యాలను అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకత గలదని తెలియజేశామన్నారు

రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన విషయాలను ఆయన తెలిపారు

విజయవాడ, హైదరాబాదు, కడపలలో వున్న మీడియం వేవ్ ట్రాన్స్‌మీటర్లను 100 కిలోవాట్లకు అప్‌గ్రేడ్ చెయ్యవలసిన అవశ్యకతకలదనీ, విశాఖపట్టణం, కడపలలో అవసరమైన స్టూడియో సౌకర్యాలు ఏర్పాటుచేసి వాటిని పూర్తి కేంద్రాలుగా అభివృద్ధి పరచవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు.

వివిధ భారత కార్యక్రమాలు మొత్తం రాష్ట్రాలకంతటికీ విస్తృత పరచేందుకు వీలుగా ఉన్నతాధికార విభాగాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా సూచించినట్లు చెప్పారు

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడువిదేశాలలోవున్న, తెలుగు మాట్లాడే ప్రజలు తెలుసుకోడానికి వీలుగా అలిండియా రేడియో నుండి విదేశాలకుచేసే ప్రసారాలలో తెలుగు కార్యక్రమాలను చేర్చవలసిందిగా విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు

తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ల సమస్యలు కలర్ ఫిలిం కేటాయింపు వగైరా సమస్యలను చేబట్టి కేంద్ర సమాచారశాఖ మంత్రి యిచ్చిన హామీ వెంటనే అమలు జరిపేటట్లు చూడవలసిందిగా ఎం పి లను కోరామన్నారు

వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను, ప్రస్తుత దశను, వాటి నిర్మాణాన్ని పూర్తి చెయ్యడానికి ప్రస్తుతం కావలసిన మొత్తాలు వగైరా వివరాలను కూడా, వారికి తెలిపామన్నారు. ఎప్పటికప్పుడు ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయంలో కొనసాగిస్తున్న కార్యకలాపాల సమీక్షకు ఒక ఉన్నతాధికార కమిటిని నెలకొల్పవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను పార్లమెంటు సభ్యులు బలపరచారని ఆయన అన్నారు.

యం. పి. ల సమావేశం వివరాలు

ఢిల్లీలో మంత్రుల స్థాయిలో రాష్ట్ర సమస్యలను పరిష్కరించటానికి పార్లమెంటు సభ్యులు చేయవలసిన కృషిని రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యుల సమావేశంలో నిన్న చర్చించటం జరిగింది.

రాష్ట్రంలో యిటువంటి సమావేశం జరగటం యిదే ప్రథమం సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు అధ్యక్షత వహించారు ఆర్థికమంత్రి తదితరులు కూడా సమావేశంలో పాల్గొన్నారు

వచ్చే పార్లమెంటు సమావేశంలో సభ్యులు రాష్ట్ర సమస్యలను లేవనెత్తాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తమ ప్రారంభోపన్యాసంలో అన్నారు

నాగార్జున సాగర్ తదితర ఇరిగేషన్ ప్రాజెక్టులు, విద్యుత్ ప్రాజెక్టులకు అధికధర ప్రాధాన్యత యిచ్చాలని యం పి లను ఆయన కోరారు సమావేశానికి 50 మందికి పైగా యం. పీ.లు హాజరయ్యారు

రాష్ట్ర సమస్యల పరిష్కారానికి యితర రాష్ట్రాల యం పీ ల తోడ్పాటును కూడా పొందాలని సమస్యలను వారికి వివరించాలని ముఖ్యమంత్రి కోరారు

అహమ్మదాబాద్ బంద్ విఫలం

అహమ్మదాబాద్, నవంబరు 8

ప్రధాని శ్రీమతి గాంధీ పర్యటనకు నిరసనగా పిలుపిచ్చబడిన అహమ్మదాబాద్ బంద్ విఫలమైంది

పట్టణంలోని 70 కాటన్ మిల్లులు మామూలుగానే ఎనిచేస్తున్నాయి నగరంలో బస్సులు, ఇతర వాహనాలు మామూలుగానే తిరుగుతున్నాయి ఒక్క రాడియా ప్రాంతంలో మాత్రం బస్సులను నిలిపివేశారు

ఇది యిలా వుండగా గత రాత్రి ప్రొద్దుపోయినతరువాత 9 మంది విద్యార్థి నాయకులను పోలీసులు నిర్బంధంలోకితీసుకున్నారు

నగరంలో పెద్దఎత్తున పోలీసు బలగాలు నియమింపబడ్డాయి. ముందు జాగ్రత్తచర్యగా 150 మంది సంఘ వ్యతిరేకులను పోలీసులు అరెస్టు చేశారు,

కమ్యూనిస్టేతర ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థి,యువజనసంస్థలతోకూడిన ఇందిరా గాంధీవిహిష్కరణకమిటిబంద్‌పిలుపిచ్చింది బంద్‌కు మార్క్సిస్టుపార్టీ కూడా నిన్న తోడ్పాటును ప్రకటించింది. అహమ్మదాబాద్ టెక్‌స్టయిల్ లేబర్ అసోసియేషన్ బంద్ ఎలుపును వ్యతిరేకించింది

పట్టణంలో బంద్ వాతావరణ మేమీ కనిపించలేదని పి టి ఐ వ్రాస్తూంది

వాహనాల రాకపోకలు మామూలుగా జరుగుతున్నవి షాపులు తెరువబడ్డాయి అయితే దీపావళి సందర్భంగా తెరువబడిన మందుల షాపులు ముందు జాగ్రత్తచర్యగా మూసివేయటం జరిగిందని నగర పోలీస్ కమిషనర్ చెప్పారు

ప్రధాన మంత్రి రాక

అహమ్మదాబాద్, నవంబరు 8

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఉదయం గం. 11.45 నిముషాలకు ఇక్కడకు వచ్చారు

విమానాశ్రయంలో శ్రీమతి గాంధీకి ఘన స్వాగతం యివ్వబడింది

ప్రధాని రాకకు నిరసనగా బంద్ నిర్వాహకులు తలపెట్టిన నల్లజెండాల ప్రదర్శన జరుగలేదు

విమానాశ్రయంనుంచి టాపులేని జీపులో వెళ్ళుతున్న ప్రధానికి దారిపొడవునా అధిక సంఖ్యలో చేరిన ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరాగాంధి వర్ధిల్లాలి అని నినాదాలిచ్చారు

రెడ్ స్క్వేర్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శన

ప్రపంచ శాంతికి సోవియట్ ప్రతిన

మాస్కో, నవంబరు 7

ప్రప్రథమ సోషలిస్టు విప్లవ 57 వ వార్షికోత్సవ సందర్భంగా నేడు రెడ్ స్క్వేర్‌లో సాయుధ దళాల ప్రదర్శన జరిగింది

కొత్త వన్నెలు దిద్దుకున్న లెనిన్ మౌసోలియం, క్రెమ్లిన్ గోపురాలు, చారిత్రాత్మకమైన రెడ్ స్క్వేర్ గోడలు అందంగా అలంకరించబడ్డాయి స్క్వేర్‌లోని భవనాలకు మార్క్స్, ఎంగెల్స్, లెనిన్‌ల బ్రహ్మాండమైన చిత్రాలు, ఎర్ర బానర్లు అమర్చారు.

ఈరోజే సోవియట్‌లో చలికాలం మంచు పడడం ప్రారంభమయింది అక్టోబర్ ఉత్సవాలలో సాంప్రదాయకంగా జరిగే ప్రజాప్రదర్శనను రద్దుచేయవలసి వచ్చింది.

సోవియట్ విక్రించిన అధునాతన ఖండాంతర రేడియలు, మిస్సైలులు అయుధాలను సాయుధ శకటాలపై రెడ్‌స్క్వేర్‌లో ఆరగంటసేపు ప్రదర్శించారు వివిధ దేశాల అతిథులు ప్రదర్శనను చూశారు సోవియట్ రక్షణమంత్రి మార్షల్ ఆండ్రీ గ్రెచ్‌కో సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు

అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు లెనిన్ మౌసోలియం వేదికపై పార్టీప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ దేవాధ్యక్షులు పోడ్గోర్నీ, ప్రధాని కొసిగిన్ ప్రభృతులున్నారు.

యుద్ధ ప్రమాదం తగ్గింది

సోవియట్ యూనియన్, సోషలిస్టు శిబిరం, ప్రపంచ శాంతి శక్తుల పోరాట ఫలితంగా 'ప్రపంచ ప్రజా శాంతి, భద్రతల ఎట్టుగొమ్మలు గణనీయంగా బలపేతమయ్యాయి అణ్వాయుధ యుద్ధ ప్రమాదం కొంత తగ్గిందని బ్రెజ్‌నేవ్ అన్నారు 'అయితే ప్రపంచ అభివృద్ధి నిరోధక, దురాక్రమణ శక్తులింకా అయుధాలను విసర్జించలేదు వైమానిక ఎత్తివేతలు ఇండోచైనాలో ఉద్రిక్తత ఉంది మధ్యధరాసైన అచంచల శాంతి స్థాపనకు ఇంకా విస్తృతంగా కృషి జరగాలి అది శాంతికోసం సాగేపోరాటానికి అవసరం అని చెప్పారు

రాష్ట్ర కమ్యూనిస్ట్ సమితి అభినందనలు

హైద్రాబాద్, నవంబరు 7

అక్టోబరు విప్లవ 57 వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ ప్రభుత్వానికి, ప్రజలకు, సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఎల్లవాభినందనలు తెలియజేసింది

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన సోవియట్ ప్రజల ఆర్థిక, పారిశ్రామిక, శాస్త్రీయ, సాంస్కృతిక రంగాలలో సాధించిన అద్భుతమైన విజయాలను హృదయపూర్వకంగా అభినందిస్తూ ప్రపంచ శాంతి కొరకు, సామ్రాజ్యవాద వ్యతిరేక, వలసవాద వ్యతిరేక, జాతీయ విముక్తిపోరాటాలకు మద్దతుగా సోవియట్ యూనియన్ అనుసరిస్తున్న కృషికి జేజేలు అర్పిస్తూ, సోవియట్ యూనియన్ నూతన విజయాలను సాధించాలని ఆంధ్రప్రదేశ్ సమితి ఆకాంక్షిస్తున్నది

విశాలాంధ్ర ' ఆవరణలో సభ

విజయవాడ, నవంబరు 7

వలు దేశాలలో ప్రజలు జరుపుతున్న విముక్తి పోరాటాలకు, ఆర్థిక స్వాతంత్ర్యానికి సోవియట్ ప్రజలు యిస్తున్న అపారమైన తోడ్పాటును నేడు విశాలాంధ్ర కార్యాలయం ఆవరణలో అక్టోబరు విప్లవ 57 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో ఎలుపుడు వక్తలు ప్రశంసించారు

సభకు శ్రీ టి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు

శ్రీ మహబూబ్ ఆదం సోవియట్ మధ్య ఆసియా రిపబ్లిక్‌లలో చాలా వెనుకబడివున్న జాతులు అక్టోబరు విప్లవం ఫలితంగా సాంఘికంగానూ, ఆర్థికంగానూ పురోగమించి అత్యున్నత స్థాయికి చేరుకున్నాయన్నారు

పెట్టుబడిదారీయేతర వంధాలో పురోగమించే అవకాశాలు అనేక దేశాలకు అక్టోబరు విప్లవం కల్గించిందన్నారు

సోవియట్ ప్రజలు వివిధ దేశాలలో సామాజిక విముక్తికై జరుగుతున్న పోరాటాలకు తమవిగా భావించి అందుకు అనేక

(మిగతా 2 వ పేజీలో)

హిందూమహాసముద్రంలో అమెరికా యుద్ధ నౌకల ప్రవేశం

సింగపూర్, నవంబరు 8

అమెరికా విమానవాహకనౌక కాన్‌స్టెల్లేషన్ నాయకత్వం క్రింద అమెరికా సైనిక నౌకాదళం నేడు సింగపూర్ నుండి బయలుదేరి హిందూ మహా సముద్రంలో ప్రవేశించింది

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్ భారత్ ఎందర్నసమర్పిచ్చి భారత దేశంలో హిందూమహాసముద్రంలో అమెరికా యుద్ధ నౌకల స్థావరానికి చెందిన వివాదంపై సమీక్ష చేయవున్న వెనువెంటనే, ఈ దర్మ తీసుకోబడింది

నేటి మధ్యాహ్నం మలాకా జలసంధిని దాటి హిందూ మహాసముద్రంలో ప్రవేశించింది

ఆ నౌకా దళంలో 80,800 టన్నుల విమాన వాహక నౌక కాన్‌స్టెల్లేషన్, మూడు డిస్ట్రాయర్లు, దాటికి సహకారంగా మరొక నౌక వున్నాయి

ఈ వారం ప్రారంభంలోనే ఎళ్ళిచు పసిఫిక్ ప్రాంతం నుండి పై నౌకలు బయలుదేరాయి. నౌకలలోని సిబ్బందికి సముద్ర తీరంలో సెలవు యిచ్చే నిమిత్తం నౌకలను యిక్కడ లంగరు వేశారు

ఆఫ్రికా తూర్పు కొస్తానుండి బయలుదేరి మార్గమధ్యంలోవున్న బ్రిటిష్, ఫ్రెంచి నౌకలతో కలిసి హిందూ మహాసముద్రంలో అమెరికా సైనిక నౌకలు విడిదిచేస్తాయని యిక్కడి సైనికవర్గాలు తెలియచేశాయి

హిందూ మహా సముద్రంలో సోవియట్ యూనియన్ పసిఫిక్ నౌకా దళానికి చెందిన 30 నౌకలు, ఒక సబ్‌మెరైన్, మూడు డిస్ట్రాయిర్లు, కొన్ని మైన్‌స్వీపర్లు, సహాయ నౌకలు వున్నాయని ఆ వర్గాలు అంచనా వేస్తున్నాయి

1973 నవంబరులోను, 1974 ఆగస్టులోను హిందూ మహాసముద్రంలో 47 అమెరికా యుద్ధనౌకలు ఎర్యటించాయి ఇంతకు ముందు సంవత్సరంలోనవంబరులోఅమెరికా యుద్ధ నౌకలు అరుమాత్రమేరాగా,యీసంవత్సరం వాటికి అరు రెట్లు అమెరికా యుద్ధ నౌకలు వచ్చాయి

ఐ. రా. స. ముసాయిదా తీర్మానం

హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా గుర్తించవలసిందిగా ఐ రా స జనరల్ అసెంబ్లీని డిమాండు చెయ్యవలసిందిగా కోరే ఒక ముసాయిదా తీర్మానం నేడు ఐరాస రాజకీయ భద్రతా సంఘం సభ్యులకు పంచిపెట్టబడింది

1972 వ సంవత్సరంనుండి హిందూ మహాసముద్రంలో శాంతి సమస్యను అధ్యయనం చేస్తున్న 15 దేశాల అడ్‌హాక్ కమిటీపై ముసాయిదా తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఎపార్సు చేసింది

హిందూమహాసముద్ర ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు తొలిదశగా, అగ్రరాజ్యాలు ఆ ప్రాంతంలో తమ సైనిక బలాలు హెచ్చింపుకు స్వస్తిచెప్పవలసిందిగా ఆ ముసాయిదాలో కోరాయి

సముద్ర తీరస్థదేశాలను, దూరంగావున్న దేశాలు, భద్రత సంఘంలోని శాశ్వత సభ్యదేశాలు ఇదు, హిందూమహాసముద్రాన్ని వినియోగించుకునే యితర దేశాలను ముసాయిదా తీర్మానాన్ని బలపరచవలసిందిగా కోరతాయి

బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, సోవియట్ యూనియన్, అమెరికా భద్రతా సంఘంలోని శాశ్వత సభ్యదేశాలు.

అడ్‌హాక్ కమిటీలో అస్ట్రేలియా చైనా భారత్ ఇండోనేషియా, ఇరాన్, ఇరాక్ జపాన్ మెడగాస్కర్ మలేసియా, మారిషస్ పాకిస్తాన్ శ్రీలంక టాంజానియా ఎమెన్, జాంబియా సభ్యదేశాలు

స్మగ్లర్లపై గట్టి చర్యలు

బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, నవంబరు 8

స్మగ్లర్లకు వ్యతిరేకంగా కేంద్రంచేపట్టిన చర్యలలో వెనకడుగు వేసే సమస్యే లేదని కేంద్ర హోం మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు

రాష్ట్ర ఐయన్ టి యు సి తన గౌరవార్థం ఏర్పాటుచేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఆర్థికపరమైన నేరాలకు పాల్పడే వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం వుంది ఈ విషయంలో ఎటువంటి సడలింపులు వుండబోవు అని ఆయన చెప్పారు

ఆందోళనలు, రాళ్ళు విసరటంద్వారా మాత్రమే సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవాలన్న వైఖరిని మార్చుకోవాలన్నారు

వీధులలో జరిగే ఆందోళనలకన్నా ఒక సమావేశంలో చేసే తీర్మానాలకు నేను వ్యక్తిగతంగా అధిక ప్రాముఖ్యత విస్తాను దేశభక్తిగల ప్రతిపౌరుడు ముందు దేశ ప్రయోజనాలకు, తరువాత వ్యక్తిగత లేదా వర్గ ప్రయోజనాలకు ప్రాధాన్యత నివ్వాలి ప్రస్తుత సంక్షోభసమయంలో యిది అత్యంత అవసరం అని ఆయనన్నారు

లాకౌట్లకు, సమ్మెలకు తాను వ్యతిరేకమనిచెప్తూ, న్యాయమైన డిమాండ్లను సాధించటంలో ఓర్పు వహించవలసిందిగా ఆయన కార్మికులను కోరాడు

నిఘా శాఖ దాడులు

ఎరువులు, నూనె పట్టివేత

హైదరాబాదు, నవంబరు 8

విశాఖజిల్లా పాయకరావుపేటవద్ద గత మంగళవారం విశాఖాశ్ర అధికారులలారీలో సహా రు 34 వేల విలువగల ఎరువుల స్వాధీనం చేసుకున్నారు.

డ్రైవరుతో సహా యిద్దరిని అరెస్టు చేయడం జరిగింది

గుంటూరుజిల్లా నిడుబ్రోలులో ఒక ప్రైవేటు రైసు మిల్లుకు సోదా చేసి 188 క్వింటాల్స్ బియ్యం, 44 బస్తాల పప్పు, ఏడు బస్తాల నూకలు మొత్తం రు 48850 విలువగల సరుకులు పట్టుకున్నారు. మిల్లు కంట్రాక్టరును అరెస్టుచేశారు

హైద్రాబాదులోని ఒక నూనె మిల్లుపై అధికారులు దాడిచేసి అమ్మదంలో కల్తీ చేయబడిన 1052 కిలోల వేరుశనగనూనెను పట్టుకున్నారు నూనె మచ్చును పరీక్షనకు పంపారు

సింధీ రచయితల సాహిత్య సదస్సు

న్యూఢిల్లీ, నవంబరు 7

అఖిలభారత సింధీ రచయితల ఫోరమ్ ఆధ్వర్యాన శనివారంనాడు యిక్కడ సాహిత్య సదస్సు జరుగుతుంది

ఈ సదస్సు రెండురోజులపాటు జరుగుతుంది.

ప్రతీపశక్తులపై 11 వ తేదీ యుద్ధ ప్రకటన : జగన్నాథసర్కార్ వెల్లడి

పాట్నా, నవంబర్ 7

బీహార్‌లోని అభివృద్ధి నిరోధక అందోళనను అడ్డుకునేందుకే కాక, దొంగ నిల్వదార్లూ, అవినీతిపరులు భూస్వాములపై రాష్ట్ర వ్యాప్త యుద్ధాన్ని ప్రకటించేందుకు 11 వ తేదీ ప్రదర్శన ఉద్దేశించ బడిందని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీజగన్నాథసర్కార్ నిన్నఇక్కడ అన్నారు

ఎన్నికయిన లెజిస్లేటర్లను బలప్రయోగంతో కూలద్రోస అభివృద్ధి నిరోధకులను గద్దె నెక్కించేందుకు బీహార్‌లో అందోళన సాగుతోందని చెప్పారు. దొంగ నిల్వదార్లు, అధిక లాభార్జనపరులు,భూస్వాములు,వారిని రక్షించే అవినీతి పరులైన అధికార్లు, రాజకీయ చేతిలో కుట్రలపై యుద్ధం ప్రారంభించడం తమ ప్రదర్శన లక్ష్యమన్నారు

అభివృద్ధి నిరోధకులను ప్రతిఘటించి వరుశయం పాల్గొన్నామని నవంబర్ 11 న లక్షలాది శ్రామిక ప్రజలు గొంతెత్తి చాటుతారని అన్నారు

దొంగనిల్వదార్లనుండి ఆహారం తదితర అత్యవసర ధాన్యాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి భూస్వాములనుండి అదనపు ఎల్వలు వెలికితీయాలి భూపరిమితిచట్టాన్ని, ఇతర వ్యవసాయ సంస్కరణలను అమలు చేయాలి అంతవరకూ శ్రామిక ప్రజాకీకరణ ప్రభుత్వాన్ని గుక్కపట్టుకోనివ్వరు అని స్పష్టం చేశారు

ప్రదర్శనను జరుగకుండా చేసేందుకు జయప్రకాశ్ అనుయాయులు విధ్వంసకాండకు పాల్పడితే తిప్పికొట్టితీరుతామని శ్రీ సర్కార్ హెచ్చరించారు

నవంబరు 11న నిరసనదినం సోషలిస్టుపార్టీ నిర్ణయం

జయప్రకాశ్ ప్రదర్శనపై పోలీసుదాడికి నిరసనగా నవంబరు 11 న దేశ మంతటా ప్రదర్శనలు,సభలు జరిపి "నిరసన దినం" పాటించాలని సోషలిస్టుపార్టీ కార్యవర్గం నిర్ణయించింది

రెండు రోజులపాటు జరిగిన కార్యవర్గం నిన్న యిక్కడ ముగిసింది

పార్టీ సహాయకార్యదర్శి బ్రిజ్‌మోహన్ తూపాన్ నేడు ఎత్రికలవారితో మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ పైభరిని తీవ్రంగా ఖండించాడు ఇరపై ప్రగతిశీల పార్టీలు, శక్తులతో జరిగే చర్చలలోకి కమ్యూనిస్టు పార్టీని రానివ్వాలని కార్యవర్గం నిర్ణయించిందని చెప్పాడు

విమాన ప్రమాదం : పైలట్ మృతి

న్యూఢిల్లీ, నవంబరు 7

ఇక్కడి సఫ్దార్‌జంగ్ విమానాశ్రయం సమీపాన నేడు భువికి దిగి వస్తూండగా ఇరవై సీటున్న మందువల్లే విమానం ప్రమాదానికి గురై అందులోని యుగోస్లావియా పైలట్ మృతి చెందాడు

చిలీ సమస్యపై ఐ. రా. స. లో భారత్ ప్రతినిధి అవాంఛనీయ వైఖరి

శ్రీ చంద్ర రాజేశ్వరరావు నిశిత విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 8

చిలి ఫాసిస్టు సైనిక పాలకుల చర్యలను ఖండిస్తూ, రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలని ఐ రా స సర్వసభ్య సమావేశంలో ఓటింగ్ జరిగినపుడు భారత శాశ్వత ప్రతినిధి ఓటింగ్‌లో పాల్గొనకపోవటాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నేడు ఒకప్రకటనలో నిశితంగావిమర్శించారు.

ఈ తీర్మానాన్ని అత్యధిక మెజారిటీతో ఐ రా స సర్వసభ్య సమావేశం ఆమోదించిన విషయం పాఠకులకు విదితమే

భారత్‌కు గల సంచిపేరును ఈ చర్య మచ్చ తెచ్చిపెట్టిందనీ, ప్రగతిశీల మానవతా ప్రపంచంనుండి భారత్‌ను వేరుచేసిందనీ ఆయన అన్నారు.

చిలీ ఫాసిస్టు సైనికముఠా చర్యలను ఖండిస్తూ ఐ రా స లో వచ్చిన తీర్మానంపై జరిగిన ఓటింగులో భారత్ గైర్‌హాజరు కావటం దిగ్భ్రాంతి కల్గించిందని ఆయన అన్నాడు

మనదేశ ఫాసిస్టు వ్యతిరేక సాంప్రదాయానికి, విదేశాంగ విధానానికి వ్యతిరేకంగా వున్న భారత ప్రతినిధి చర్యనుఆయన నిశితంగా విమర్శించాడు

భారత్ శరీరంలో ఒక భాగం సిక్కిం

దోర్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 7

శరీరంలోని ఒక అవయవం మాదిరిగానే సిక్కింకూడా భారత్‌లోని ఒక భాగమని సిక్కిం ప్రధాని కాజిలెండుప్ దోర్జి నేటి రాత్రి యిక్కడ టెలివిజన్ యింటర్వ్యూలో స్పష్టీకరించారు

భారత్ - సిక్కింలమధ్య ప్రాచీనకాలం నుండి సాంస్కృతిక, మత సంబంధమైన సంబంధాలున్నాయని ఆయన అన్నాడు

భారత్‌తో సన్నిహిత సంబంధాలను సిక్కిం ఎందుకు కోరుకుంటున్నదని ప్రశ్నించగా సిక్కింకు అభివృద్ధి సహాయం, ఆహారధాన్యాలు, మందులు, తదితరములు అన్ని గారతనుండి వస్తున్న విషయం మాదేశ ప్రజలకు తెలుసునని, దీనితోపాటు విదేశీ దురాక్రమణనుండి కూడా భారత్ రక్షిస్తున్నదని సమాధానమిచ్చారు

భారత తప్పమరోదేశం మాదేశప్రజలకు తెలియదని ఆయన అన్నారు

మార్లోకు నెహ్రూ అవార్డు

న్యూఢిల్లీ, నవంబరు 8

ఫ్రాన్స్‌కు చెందిన రచయిత ఆంద్రే మార్లోకు 1972 సంవత్సరపు జవహర్ లాల్‌నెహ్రూ అవార్డును యిస్తున్నట్టు నేడు యిక్కడి లాండన ప్రాయంగా ప్రకటించబడింది

అంతర్జాతీయ సదభావనాహనకు యిచ్చే ఈ అవార్డు విలువ ఒక లక్ష రూపాయలు ఇంతకు ముందు ఈ అవార్డును యుగోస్లావియా అధ్యక్షులు టిటో, బూనా మాజీ ప్రధాన కార్యదర్శి ఉథాంట్, ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ (సరిహద్దు గాంధీ), డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ జాంబియా అధ్యక్షులు కెన్నెత్ కౌండాకు యిచ్చారు.

ఖమ్మంలో విద్యార్థుల నిరాహార దీక్షలు

ఖమ్మం, నవంబరు 8

ఖమ్మంలో విద్యార్థుల కోర్కెల వారోత్సవం సందర్భంగా గత 5 రోజుల నుండి యిక్కడ నిరాహార దీక్షలు జరుగుతున్నాయి.

మొత్తం ఈ నిరాహారదీక్షల్లో 68 మంది విద్యార్థులు, 13 మంది విద్యార్థినులు, జరుగుతు బాలసంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాల సంఘ దళానికి జి మోహనరావు, శ్రీనివాసరావులు, విద్యార్థినుల దళానికి వాసిరెడ్డి ఉష, ఎ యస్. విజయకుమారి, యస్. శేషకుమారిలు నాయకత్వం వహించారు

నేటి నిరాహార దీక్షలను జిల్లా మహిళా సంఘ కార్యదర్శి శ్రీమతి తుల్లూరి తులశమ్మ ప్రారంభించారు ప్రముఖ డాక్టరు, జిల్లా ఇన్సాఫ్ కార్యదర్శి శ్రీ ఏ. గోర్కి నిమ్మరసమిచ్చి నేటి నిరాహార దీక్షలను విరమింపచేశారు

నేడు ఖమ్మంలోని పాఠశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. జిల్లాలోని ఎలు పాఠశాలల్లో కూడా విద్యార్థులు తరగతులను బహిష్కరించినట్లు వార్త అందాయి.

ప్రతి నెలా ఒక కొత్త పట్టణం

భారత్ నిర్మించాలని ఎన్రిక్యూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 8

మన దేశంలోని ప్రజల నివాస అవసరాలను తీర్చడానికి రానున్న దశాబ్దాలలో ప్రతినెలా 10 లక్షల జనాభాం కొత్త పట్టణాన్ని నిర్మించాలని ఐరాస అధికారి ఒకరు నేడు యిక్కడ అన్నారు,

భారత్‌లో ప్రతి సంవత్సరం పెరుగుతున్న 130 లక్షల జనాభకు ప్రతి నెలా ఒక కొత్త పట్టణం అవసరమౌతుందని ప్రతిపాదనలోవున్న ఐ రా స మానవ పునరావాసాల మహాసభ ప్రధాన కార్యదర్శి ఎన్రిక్యూపెనాలోసా అన్నారు

మహాసభకు అవసరమైన సమాచారాన్ని సేకరించటానికి పెనాలోసా యిక్కడికి వచ్చారు ఈ మహాసభ 1976 లో వాన్‌కవర్ (కెనడా) లో జరుగుతుంది

తగ్గింపు ధరలు!!

నాణ్యమైన అనేక రకముల బిస్సీ వస్త్రములకు ధరలు తగ్గించబడినవి

సరికొత్త రకములు ఇప్పుడే వచ్చినవి

మావద్ద వెంటనే ఖరీదు చేసి లాభము పొందండి

1. లక్ష్మీ షోరూమ్
మిక్కిలి పెద్దదైన బిస్సీ బట్టల షాపు

2. లక్ష్మీ జనరల్ స్టోర్సు
ఆంధ్రదేశమునందు మిక్కిలి పెద్దదైన ఫాషన్ వస్త్రముల షాపు

బిసెంటురోడ్ - గవర్నరుపేట, విజయవాడ-2

ఫోన్స్: 77055, 73467, 77052

విశాలాంధ్ర

1974 నవంబరు 9 శనివారం

ప్రజలకు అధిక భారాలు : పెట్టుబడిదారులకు అధిక లాభాలు

గత రెండు సంవత్సరాలుగా దేశంలో ఎన్నడూ లేనంతగా ధరలు పెరిగాయి. ద్రవ్యోల్బణం హెచ్చింది. రూపాయి విలువ తరిగిపోయింది నిజ వేతనాలు పడిపోయాయి ప్రజల జీవన ప్రమాణాలు ఎన్నడూ లేనంత అధోగతి పాలయ్యాయి

అత్యధిక సంఖ్యాక ప్రజలు ఇంత ఆర్థిక దుస్థితికి లోనవుతూంటే గత రెండు సంవత్సరాలలోను దేశంలోని పెట్టుబడిదారీ వర్గం, వేళ్ళమీద లెక్కించగల్గిన గుత్త కంపెనీలు అపారమైన లాభాలు గడించాయి. వాటి ఆదాయాలు, పెట్టుబడి కేంద్రీకరణ ఎంతగానో హెచ్చాయి.

ఈ విషయాన్ని ఎవరో కాదు-దేశంలోని పెద్ద పెట్టుబడిదారులలో ఒకరైన జె యిన్స్‌కు చెందిన టైమ్స్‌ఆఫ్‌ఇండియా గ్రూపు గుత్తపత్రిక "ఎకనమిక్ టైమ్స్" నవంబరు 4 వ తేదీన ప్రకటించిన తన పరిశీలనలో తెలియజేసింది గత 23 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేనంత ఎక్కువ ఆదాయాలను ప్రైవేటు రంగంలోని పారిశ్రామిక కంపెనీలు ఆర్జించినట్లు, తమ పెట్టుబడిని పెంచుకున్నట్లు ఈ పరిశీలనలో తెలియజేసింది.

1972-73లో ఈ కంపెనీల మొత్తం పెట్టుబడి కేంద్రీకరణ రు 893 కోట్లనుండి 1973-74 లో రు. 1253 కోట్లకు పెరిగింది నికర పెట్టుబడి కేంద్రీకరణ రు. 455 కోట్లనుండి రు. 781 కోట్లకు పెరిగింది.

ఈ విధంగా అపారమైన ఆదాయాలను సంపాదించిన పరిశ్రమలలో నూలు బట్టలు, నైలాన్ బట్టలు, ఉక్కు, ఇనుము పెట్రో రసాయనాలు, కాగితం, షిప్పింగ్ మున్నగునవి ఉన్నాయి. ఇందులో అనేక పరిశ్రమలు ఉత్పత్తి తగ్గించి, కృత్రిమ కొరత కల్పించి ఎక్కువ లాభాలను ఆర్జించాయి

అన్నిటి కంటే ఎక్కువ బట్టల పరిశ్రమ, ఆ తరువాత ఇంజనీరింగ్ పరిశ్రమ తమ పెట్టుబడి కేంద్రీకరణను పెంచుకోగల్గాయి

162 బట్టల కంపెనీలు రు 116 కోట్ల పైగా పెట్టుబడిని పెంచుకుంటే, 254 ఇంజనీరింగ్ కంపెనీలు రు. 180 కోట్లు పెట్టుబడిని పెంచుకోగల్గాయి

ప్రజలపై పడే పరోక్షపు పన్నులను పెంచి, పెట్టుబడిదారులపై పడే ప్రత్యక్ష పన్నులను తగ్గించడం వారికిచ్చే రాయితీలను పెంచడం, వారి అధిక లాభాలపై ఎట్టి పరిమితులు విధించకపోవడం- ఒక్క మాటలో కాకులను కొట్టి గద్దలకు వేసే విధానాన్ని ప్రభుత్వం అవలంబించడంవల నే-ప్రైవేటు రంగం ఇంతిగా తన ఆదాయాలను పెట్టుబడులను, పెంచుకోగల్గుతోంది ప్రభుత్వ పెట్టుబడి సంస్థలు, జాతీయం చేసిన బ్యాంకులు ప్రైవేటురంగానికే ఎక్కువ రుణాలు యిస్తున్నాయి.

ఈ ప్రైవేటు కంపెనీలు తమకు కావలసిన పారిశ్రామిక ముడిసరకులను, యంత్రాల విడిభాగాలను ఇంధనాలను, యితర పారిశ్రామిక అవసరాలను అపారంగా నిల్వచేసుకుంటున్నాయి. ఆ విషయమైకూడా "ఎకనమిక్ టైమ్స్" వెల్లడించిన వివరాలు గమనించదగినవి

బట్టల మిలులు-తమ "ఇన్ వెంటరీ" నిల్వలకు 1973-74లో రు 64 కోట్లు మదుపుపెట్టాయి ఇంజనీరింగ్ పరిశ్రమ రు 98 కోట్లు మదుపు పెట్టింది పంచదార పరిశ్రమ రు. 24 కోట్లు ఈ రూపంలో నిలవచేసుకుంది

ప్రజల నిత్య జీవితావసరాల ఉత్పత్తిని పెంచకుండా ధరలను మాత్రం పెంచి ప్రైవేటురంగం తన లాభాలను, తమ పెట్టుబడిని పెంచుకొంటున్నట్లు దీనినిబట్టి స్పష్టం

ప్రజలు పొదుపు చేయాలని కడుపు కట్టుకోవాలని ప్రభుత్వం ఒకవైపు నీతిబోధలు చేస్తూంది కాని పెట్టుబడిదారుల ఆదాయాలు - లాభాలు మాత్రం తగ్గకపోగా ఎన్నడూ లేనంతగా పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం అనుసరించే విధానాలు ఎవరి ప్రయోజనాలకు అనుగుణ్యంగా ఉంటున్నాయో- ఈ పెట్టుబడిదారీ పత్రిక పరిశీలనబట్టే స్పష్టంగా బైటపడుతూంది.

పట్టు పరిశ్రమ అభివృద్ధికి రు. 35 కోట్లు

బెంగుళూరు నవంబరు 8

ఐదవ పంచవర్ష ప్రణాళికలో పట్టు పరిశ్రమఅభివృద్ధికి రు 35 కోట్లు కేటాయించబడినట్లు అధికారవర్గాలు నెడెక్కడ తెలియజేశాయి

ఇందులో రు. 27 కోట్లు రాష్ట్ర ప్రభుత్వాలు, రు 8 కోట్లు కేంద్ర ప్రభుత్వం అప్పు చేస్తుంది

ఐదవ ప్రణాళికలో పట్టు ఉత్పత్తి 4840 టన్నులకు చేరగలదని భావించబడుతూంది ఇదీకాలంలో రు 875 కోట్ల విలువగల పట్టు వస్త్రాలు, దారాలను ఎగుమతి చేయాలని అప్పుగా పెట్టుకోబడింది

అడ్వాన్సుల చెల్లింపుకు నూతన పథకం

సింగరేణి కార్మికులకు

కొత్తగూడెం, నవంబరు 8

క్లిష్ట పరిస్థితి నెదుర్కొంటున్న డొల్లగని కార్మికులకు అడ్వాన్సులు యివ్వటానికి సంబంధించి ఒక నూతన పథకాన్ని సింగరేణి కాలరీస్ అధ్యక్షులు శ్రీ వి యస్ రమన్ ప్రకటించారు

ఈ పథకం ప్రకారం అప్లికేషన్ యిచ్చిన 24 గంటలలో ప్రతి కార్మికునికి పట్టి లేకుండా రు 200 అడ్వాన్సు యివ్వబడుతుంది ఈ మొత్తాన్ని 8 సమాన వాయిదాలలో తిరిగి వసూలు చేస్తారు

ఈ పథకం వచ్చే ఫిబ్రవరినుండి అమలులోకి వస్తుంది

విప్లవాభినందనలు

(1 వ పేజీ తరువాయి)

త్యాగాలు చేస్తున్నారని శ్రీ పట్టాభి రామారావు అన్నారు

సోవియట్‌ను నిందించే సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారుల స్థానాన్ని నేడు కువానా విప్లవ వాదులు తీసుకోవటం శోచనీయమని అయన అన్నారు

మార్క్సిలోగత నవంబరు విప్లవదినోత్సవాలకు హాజరైన తమ అనుభవాలను తెలిపారు

రాజకీయ స్థాయిని పెంచుకోవలసిన అవశ్యకతను శ్రీ సుబ్బారావు వివరిస్తూ సోవియట్ శ్రామికుల త్యాగాలనుండి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు

భారతదేశంలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల కుట్రలను తిప్పికొట్టడమే నేడు ప్రజాతంత్ర అభ్యుదయ శక్తుల కర్తవ్యమని శ్రీ టి వెంకటేశ్వరరావు అన్నారు

ఈ కర్తవ్యాన్ని నిర్వహించటంద్వారానే విప్లవదళకు భారతదేశం పురోగమిస్తుందన్నారు.

హనుమాన్ పేటలో

అక్టోబరు విప్లవ దినోత్సవ సందర్భంగా హనుమాన్‌పేటలో స్థానిక కమ్యూనిస్టుపార్టీ శాఖ ఆధ్వర్యాన విపిన సెంటర్లలో ఎర్రజెండాలు ఎగురవేశారు పట్టణపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ పి ఆంజనేయులు, శాఖాకార్యదర్శి శ్రీ గోపాలకృష్ణయ్య సహాయ కార్యదర్శి శ్రీ శింగిరయ్య జెండా ఆవిష్కరించారు. యువజన సమాఖ్య శాఖాకులను యువజన నాయకులు ఎం వెంకటేశ్వరరావు, పి నాంచారయ్య, టి. కోటేశ్వరరావులు ఎగురవేశారు

చైనా సందేశం

అక్టోబరు విప్లవ వార్షికోత్సవ సందర్భంగా సోవియట్‌కు పంపిన సందేశంలో నిర్యుద్ధ సుదిక్షై చైనా ప్రతిపాదించిందని మాస్కోలోని చైనా వర్గాల కథనం.

హింసాకాండ వల్ల ప్రయోజనంలేదని ప్రధాని

ఫరీదాబాద్, (హర్యానా) నవంబర్ 7

హింసాకాండ ఆందోళనలు భారతదేశంలో కొనసాగుతున్న మార్పుల క్రమాన్ని భగ్నం చేస్తాయేతప్ప మార్పుకు తోడ్పడవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ అన్నారు

అఖిలభారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎడవ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆమె పై విధంగా అన్నారు

అన్ని రంగాల్లోలాగే విద్యా రంగంలో కూడ మార్పులు తేవలసిన అవసరం వున్నదని, మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నామని అందుకు కొన్ని తర్కాలు తీసుకొన్నామని, మరికొన్ని తీసుకుంటామని ఆమె అన్నారు

హింస, ఆందోళనలు, ఎల్లవేళ గురించి కబుర్లు చెప్పడం ద్వారా మాత్రమే మార్పులు తేవడం సాధ్యమని కొందరు అనుకుంటుండడం విచారకరమన్నారు

నేటి విద్యా రంగంలో ఏన్ని అవకతవకలు, లోపాలు ఉన్నప్పటికీ వర్తమాన యువతరం తమమీదపడ్డ బృహత్ బాధ్యతలను నిర్వర్తించగలదన్న ఆశాభావం తమకున్నదని ప్రధాని అన్నారు

స్కౌటు ఉద్యమం అరితర్డాతీయ సదవగాహనను పెంచింధని, అది క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం, దాతృత్వం వగైరా గుణగణాలను కూడా పట్యుల్లో ప్రవేశపెట్టిందన్నారు

కేరళ ఆకలియాత్రలు

తిరువనంతపురం, నవంబర్ 7

కేరళలో ఐదు ప్రతిపక్ష పార్టీలు నేడు రాష్ట్ర మంతటా నిర్వహించిన ఆకలి యాత్రలలో మొత్తం 15 వేలమంది పాల్గొన్నారని అధికార వార్తలు తెలిపాయి

పౌరసరఫరా కార్యాలయంముందు వారు కొంతసేపు నినాదాలిచ్చి శాంతియుతంగా తిరిగి వెళ్ళిపోయారు

చాలీచాలని ఆహారధాన్యాల రేషన్, అధిక ధరలకు నిరసనగా యీ ప్రదర్శనలు జరిగాయి ప్రతిపక్ష సమరసమితిలో మార్క్సిస్టు పార్టీ, కేరళ కాంగ్రెసు, సోషలిస్టు పార్టీ, కె ఎస్ పి, కె టి పి ఉన్నాయి 12 కిలోల రేషన్ డిమాండ్‌ను బలపరుస్తూ నవంబరు 21న సార్వత్రిక సమ్మెజరపాలని కార్యాచరణ మండలి ఎలుపిచ్చింది

రిజర్వ్ బ్యాంకి ప్రకటన

పరపతి విధానంపై

బొంబాయి నవంబరు 7

బొంబాయిలోని మిల్లుల పరిశ్రమకు కానీ, భారత కాటన్ కార్పొరేషన్‌కు కానీ ఆర్థిక సహాయం చేసేందుకు ఎటువంటి విధానాన్ని అవలంబించే సమస్యేలేదని రిజర్వు బ్యాంకి నేడిక్కడ స్పష్టీకరించింది

బొంబాయి మిల్లు ఓనర్సు అసోసియేషన్ ప్రతినిధులు నేడిక్కడ రిజర్వుబాంకితోనున్నతాధికారులతో సమావేశమై పరపతి విధానంపై చర్చించిన సందర్భంగా పై విధంగా చెప్పారు

ఎగుమతులకు ప్రత్యేకమైన ధరలు కలుగచేసే ప్రస్తావనే లేదన్నారు

ఎగుమతులపై సుంకం ధరల ఎత్తివేతను అమలులో పెట్టడంలో భారత కాటన్ కార్పొరేషన్ కార్యకలాపాలు ఇప్పటికే బోనస్ చెల్లింపడానికి మిల్లు ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధివర్గం ఇచ్చిన విజ్ఞప్తులు బాంకిని చురుకైన అడిగాయని అధికార వార్త అయితే ఆ వార్త వాస్తవం కాదని రిజర్వు బాంకి అధికారి అన్నారు

ఆహార భద్రతాసంఘ స్థాపనకై ప్రతిపాదన

ప్రపంచ ఆహార సభలో భారత ప్రతినిధివర్గంచే

రోమ్, నవంబరు 7

ఐరాస భద్రతా సంఘం మాదిరిగానే ఆహార భద్రతా సంఘాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా ప్రపంచ ఆహార సభలో భారత ప్రతినిధివర్గం ప్రవేశపెట్టిన ప్రతిపాదనను సభలోని ప్రతినిధులు గణనీయమైన సంఖ్యలో బలపరచినట్లు భారత ప్రతినిధివర్గానికి చెందిన వర్గాలు నేడు తెలిపాయి

ఆహారభద్రతా సంఘానికి, ప్రపంచ ఆహార విధానాన్ని రూపొందించి, నాయకత్వం వహించి అమలుఎరచేందుకు అవసరమైన హోదా, అధికారం యివ్వాలని ఆహారమంత్రి జగ్‌జీవన్‌రాం తన ప్రతిపాదనలో తెలియచేశారు

స్వీడన్ ప్రతినిధివర్గాన్ని, ఘనా వ్యవసాయమంత్రిని జగ్‌జీవన్‌రాం నేడు కలుసుకున్నారు ఇటాలియన్ పెలిజిలన్‌కు అయన ఇంటర్వ్యూ యిచ్చారు

నిన్న ఆహార సభలో ప్రసంగించిన తర్వాత, జగ్‌జీవన్‌రాం యూరప్ కామన్ మార్కెట్టు ప్రతినిధులతో సంప్రతింపులు జరిపారు సంప్రతింపులు స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయనీ, చాలా సహాయకరంగా వున్నాయనీ భారతదేశ ప్రతినిధి వర్గానికి చెందిన వారు తెలిపారు

జగ్‌జీవన్‌రాం అమెరికా వ్యవసాయ మంత్రి ఎర్ల్ బట్జ్‌తో నిన్న లాంఛన ప్రాయంగా మాట్లాడారు

ప్రస్తుతం ప్రపంచంలో ఏర్పడిన ఆహార కొరత దృష్ట్యా, అమెరికా వంటి గోదుమలు ఉత్పత్తి చేసే దేశాలు నిర్వహించవలసిన పాత్రపై వారు ప్రధానంగా మాట్లాడినట్లు తెలుస్తోంది

ప్రపంచ వ్యాపితంగా ఏర్పడిన తీవ్ర ఆహార కొరతకు వ్యతిరేకంగా పోరాడేందుకు వర్తమాన దేశాలకు ఒక ఐక్య కార్యక్రమం ఏదీ లేదని నేడు ప్రపంచ ఆహార సభ మూడవ రోజున స్పష్టమైనట్లు డి ఏ ఎ వార్తా సంస్థ తెలియచేసింది.

ప్రపంచంలో ఏర్పడిన ఆహార కొరత దృష్ట్యా నూనె ఉత్పత్తి చేసే దేశాలు సహాయ పడవలసిన బాధ్యత ఉందని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ గుర్తు చేశారు "అయితే ఒక్కటి ఇవాన్ మాత్రం వ్యవసాయానికి పెద్ద ఎత్తున సహాయం చేస్తానని హామీనం చేసింది

నూనె ఉత్పత్తి చేసే దేశాలు, తమ నూనె ధరల విధానంలో అధిక సంఖ్యాక వర్తమాన దేశాలను నిస్పృహ స్థితికి నెట్టరాదని నేడు క్యూబా హెచ్చరించింది ఇతర లాటిన్ అమెరికా దేశాలు వ్యవసాయం విషయంలో అనుసరిస్తున్న విధానాలను కూడా క్యూబా ప్రతినిధివర్గం ఖండించింది

క్యూబా ప్రభుత్వం పాదించిన విజయాలను క్యూబా డిప్యూటీ ప్రధాన మంత్రి కార్లా ఎరోడ్రిగేజ్ వివరించి, బ్రెజిల్ సాధించిన అర్థికవిజయాలను యూరోదేశాల

నర్సరావుపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ తోట భరతుడు గారు

తోట భరతుడుకి సన్మానాలు

నరసరావుపేట, నవంబరు 8

నర్సరావుపేట అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా శ్రీ తోట భరతుడు గతనెల 30 న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు నర్సరావుపేట లాల్‌బహదూరు మార్కెటు వారు యీ సందర్భంగా సన్మానంచేశారు సాయంత్రం 4 గంటలకు పట్టణ కాంగ్రెస్ కమిటీవారు సన్మానం చేశారు

ఈ సందర్భంగానే ఆయనకు సన్మానంగా పురుషోత్తంపట్నంలో బహిరంగసభ జరిగింది 31 వ తేదీన చిలకలూరిపేట పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో సన్మానసభ జరిగింది సభలో శ్రీయుతులు మద్దెల వెంకటరత్నం, కరణం నరసింగరావు, పేకపోతుల ఎర్రయ్య చిర్రా వెంకటేశ్వరరెడ్డి బద్దు రామలింగం తదితరులు ఉపన్యసించారు ఇప్పు సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు

ఈనెల నాల్గవ తేదీన చిలకలూరిపేటలో రజక సంఘం వారు సన్మానించారు

యీ నెల 10 వ తేదీన కన్యకాపరమేశ్వరి (గుంటూరు) మెట్టమీద సన్మాన సభ జరుగును వాటిని మంత్రి (గ్రూప్ మ్యూజియం) కాలక్షేపం [illegible] చేసేయాలు [illegible] సభలో [illegible] చైర్మన్ [illegible] సన్మానం [illegible] కార్యక్రమం [illegible] కార్యక్రమం [illegible] అధ్యక్షత వహించారు ప్రకటనమ్మలో సభ ముగిసింది

భారత్ హెవీప్లేట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల వేతనాల పెంపు

విశాఖపట్నం, నవంబరు 7

ఇక్కడి భారత్ హెవీ ప్లేట్ అండ్ వెసల్స్ ఫ్యాక్టరీ ఉద్యోగుల వేతనాల పెంపు ప్రతిపాదనను కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ అమోదించిందని మేనేజింగ్ డైరెక్టర్ జనరల్ శ్రీ సుందరరావు నేడిక్కడ చెప్పారు

ఉద్యోగులకు నెలకు రు 83 నుండి రు 128 వరకు వేతనాలు పెరుగుతాయి. ఈ పెంపు 2700 మంది ఉద్యోగులకు వర్తిస్తుంది నవంబర్ 1 వ తేదీ నుండి అధిక వేతనాల చెల్లింపు జరుగుతుంది. దీనివల్ల ఫ్యాక్టరీకి రు 20 లక్షలు ఖర్చవుతుంది ఈ ఉత్తర్వు మూడేళ్ళ పాటు అమలులో ఉంటుందని శ్రీ సుందరరావు చెప్పారు

మహారాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

మంత్రులసంఖ్య 30కి పెంపు

బొంబాయి, నవంబరు 7

మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో నేడు నూతనంగా 9 మంది స్టేట్ మంత్రులను నియమించి, 7 గురు స్టేట్ మంత్రులను కేబినెట్ స్థాయికి పెంచారు

విద్యామంత్రి శ్రీ నామ్‌దేవ్‌కోకీ స్వస్తి చెప్పబడింది ఒకే ఒక్క డిప్యూటీ మంత్రి శ్రీ అర్ ఎం పటేల్‌కు స్టేట్ మంత్రి స్థాయి యివ్వడంతో మంత్రివర్గం రెండు దొంతరలుగా ఉంది

మంత్రివర్గం సంఖ్య 21 నుండి 30 కి పెరిగింది కొత్త మంత్రులు శనివారం ప్రమాణస్వీకారం చేస్తారు

ప్రణాళికాశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి ప్రభావాతుప్పు కింది స్టేట్ మంత్రులందరికీ కాబినెట్ స్థాయి యివ్వబడింది

శ్రీయుతులు కె పి పాటిల్ ఎస్ బి పాటిల్, ఎస్ ఎ సోలంకె, ఎస్ జి పావర్ ఎల్ జె దివాకర్, జి ఎస్ నర్‌నాయక్ డి టి రూపావతి రత్నగిరి నుండి ఎంపబడిన మంత్రివేరు తర్వాత ఎకటిస్తారు మంత్రులు బొద్దుభోలియోలు రేపు ప్రకటిస్తారు మంత్రిత్వశాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి శ్రీ వసంత్ పీ యస్ నాయక్ సంప్రదింపులు జరిపి నిర్ణయిస్తారు ఈ రోజంతా పర్యటిస్తూనే ఉన్నారు రేపు కూడా [illegible]

1972 అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఇదే పెద్ద మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

హ్యూస్టన్ నవంబరు 7

ఎండాడ్ శాసనసభలో అకాలీ ఎక్స్ పార్టీ ప్రతినిధులు శ్రీ బలజిత్‌సింగ్ సాంధూ గుండెపోటువల్ల గతరాత్రి యిక్కడి ఎల్డర్ జంక్షన్ హాస్పిటల్‌లో మృతిచెందారు

ఆయన వయస్సు 46 సంవత్సరాలు

న్యాయమూర్తుల "అన్యాయ" స్థితిగతులు

(విశాలాంధ్ర విలేకరి)

"మానసికంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాను. అవినీతి నా యింటి గుమ్మంముందు తచ్చాడుతున్నది నన్ను చూసి భయపడుతున్నది అయితే కుటుంబ బాధ్యతలు నన్ను భయపెట్టుతున్నాయి" కలత పడిన హృదయంతో చిట్టించిన సుదులతో చెప్పారుడిక న్యాయమూర్తి

8 గంటల ఎనిని అమలు ఎరచాలని తీర్పుయిచ్చే నేను ఆ తీర్పును నాకు నేను అమలుఎరచుకోవాలను కొంటాను. అయితే ఉదయం 7 గంటల డిక్టేషన్‌తో కార్యక్రమం ప్రారంభమై రాత్రి పది గంటల నోట్సుతో ముగుస్తుంది' — మరో న్యాయమూర్తి

'రౌడీలు, హంతకులపై తీర్పులు చెప్పాము వాళ్ళు మా యింట్లకు వచ్చి హడావుడి చేస్తే తగిన రక్షణ కూడ లేదు —ఒకన్యాయమూర్తి

న్యాయమూర్తుల అన్యాయ స్థితిగతులను వెల్లడిస్తాయి యివి. రాజ్యాంగం మేరకు న్యాయస్థానాలు పరిపాలనలో కీలకమైనవి న్యాయమూర్తులు నిర్భీతితో నిజాయితీతో, స్వతంత్రంగా వ్యవహరించాలని ప్రతిఒక్కరూ ఆశిస్తాయి సమాజంలో కలసిమెలసి తిరుగుతూ తత్ఫలితంగా ఏర్పడే భావాలను తీర్పులపై న్యాయమూర్తులు చూపకూడదు! సమాజంతో సాధ్యమైన మేరకు సంబంధం లేకుండా యిల్లు కోర్టుకే 'పరిమితం గావలసిన' న్యాయమూర్తులు యింటి ఆర్థిక పరిస్థితులు ప్రభావం యింటికే పరిమితంగాని ప్రమాదం ఏర్పడుతున్నది న్యాయమూర్తుల మాటల్లోనే చెప్పాలంటే, వేతనాలు, రక్షణ, ప్రమోషన్లు యితర పరిస్థితులను పరిశీలిస్తే కొంతవరకు యిది ఏదీతం కాగలదు

న్యాయమూర్తులు స్వతంత్రంగా ఎవరితో పొత్తులేకుండా వుండాలి పగలంతా కోర్టులలో వాదనలను పరిశీలించటం వారి కార్యక్రమంలో ఒక భాగం మాత్రమే సాయంత్రం నుండి వాదనల పరిశీలన ప్రారంభమవుతుంది ఇలాంటి సందర్భంలో యిల్లు పెద్దదిగా వుండాలి అయితే ఇంటిఅద్దె చిన్నదిగావుంటున్నది ఇందుకు పరిష్కారంగా ప్రభుత్వమే క్వార్టర్స్ నిర్మించాలని లేదా యింటి అద్దెక్రింద రు 200 చెల్లించాలని న్యాయమూర్తులు కోరుతున్నారు నానాటికి పెరుగుతున్న నేరస్తులకు శిక్షలు విధించే న్యాయమూర్తుల యిళ్ళకు ఫోన్స్ కూడ లేవు అవసరమైనప్పుడు పోలీసు సహాయాన్ని కోరటానికి పోలీసు వికెట్స్ యింటి వద్ద ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు

ఎజయవాడలోని 10 మంది న్యాయమూర్తులలో ఐదు మందికి క్వార్టర్స్‌లేవు

అర్ధరాత్రి మునవాజ్యాలు స్వీకరించటానికి వెళితే ప్రయాణ ఖర్చులక్రింద రు 5 లు అడిగిస్తుంది

న్యాయమూర్తులకు తలనొప్పి కలిగిస్తున్న మరో వ్యవహారం సబ్ జైళ్ళ దౌర్జన్య దీనిని పూర్తిగా తొలగించాలని వారు కోరుతున్నారు

పనిభారం కారణంగా శనివారంకూడ శెలవుయివ్వాలని కోరుతున్నారు

కేసులసంఖ్య పెరుగుతున్నా కోర్టులు పెరగటంలేదు న్యాయమూర్తుల సంఖ్య పెరగటంలేదు మున్సిఫ్స్ 600 కేసులను చూడవలసి వస్తున్నది బ్రిటిష్ కాలం నాటి యిరుకైన కోర్టులో తీర్పులు చెప్పవలసివస్తున్నది. కోర్టులకు వచ్చేవారికి లెట్రిన్, యూరినల్స్ సౌకర్యాల సంగతటుంచి వర్షంవస్తే తలదాచుకోను చోటుకూడ లేదు త్రీటు కూడ యీ యిబ్బందులు ఎదురవుతుంది

ఆంధ్రప్రదేశ్ జ్యూడిషియల్ అపీసర్ల వేతనాలు 1969 లో పునర్వ్యవస్థీకరింపబడ్డాయి అయినప్పటికీ పుదు చ్చేరి, తమిళనాడు, మైసూరులలోకన్నా తక్కువ తక్కువ కాదర్‌అయిన సెకండ్ క్లాస్ మాజిస్ట్రేట్ బేసిక్ వేతనం రు 900కాగా డిస్ట్రిక్ట్ జడ్జి గ్రేడ్ II వేతనం రు 1150 1969 లో సెలక్షన్ గ్రేడ్ పోస్టులు మంజూరు చేయబడ్డాయి

ధరలు పంద శాతం పెరిగినప్పటికీ 1969 నుండి వేతనాలలో పెద్ద మార్పు లేదు వేతనాలను సవరించాలని ప్రస్తుత ఏకసభ్య కమిషన్‌ను రాష్ట్ర జ్యూడిషియల్ అపీసర్స్ అసోసియేషన్ కోరింది సెకండ్ క్లాస్ మాజిస్ట్రేట్ బేసిక్ వేతనం రు 600 వుండాలని, డిస్ట్రిక్టుజడ్జి గ్రేడ్ II బేసిక్ వేతనం రు. 1700 వుండాలని కోరింది

'డిస్ట్రిక్ట్ జడ్జిలకు హైకోర్టు జడ్జీలుగా ప్రమోషన్ కై 33% శాతాన్ని రిజర్వు చేయాలి డిస్ట్రిక్ట్ జడ్జీల డైరెక్ట్ రిక్రూట్ మెంటును 20 నుండి పది శాతానికి తగ్గించాలి మున్సిఫ్ జడ్జీ రిక్రైట్‌మెంట్ సమయంలో కూడ మున్సిఫ్ జడ్జిగానే ఉండాలని కోరుకోరుకదా! జ్యూడిషియల్ అపీసర్స్‌ను న్యాయశాఖకు, లెజిస్లేచరుకు, హోంకోర్టులకు డిపార్టుమెంటుపై పంపాలి మున్సిఫ్ మాజిస్ట్రేట్లు ఎతకాన్ని చిత్తూరు, కడప, గుంటూరు, ప్రకాశంజిల్లాలోని కొంత భాగానికి కూడా వర్తింపజేయాలి ఫదవీ విరమణకాలపరిమితిని 55నుండి 60సంవత్సరాలకు పెంచాలి భూసంస్కరణ చట్టం అమలుకు ఏర్పాటు చేసే ట్రిబ్యునల్స్‌లో 50శాతాన్ని న్యాయమూర్తులకు స్థానం కల్పించాలి రాష్ట్ర జ్యూడిషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కోరుతున్న కోర్కెలలో యివి కొన్ని మాత్రమే

న్యాయమూర్తుల కోర్కెలను తీర్చటానికి ధన వ్యయం కాగలదు కోర్టులపై ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం వస్తున్నదని, దానిని కోర్టుల అభివృద్ధి, తమ వేతనాలను అధికం చేయటానికి వినియోగించాలని ఒక న్యాయమూర్తి చెప్పారు న్యాయమూర్తుల సంక్షేమనిధిని ఏర్పాటు చేయాలని కొందరు న్యాయమూర్తులు కోరారు.

'నిజం చెపుతున్నాం కొందరు న్యాయమూర్తుల జుమాస్తాల కన్నులుగానే మిగిలిపోతున్నారు కొందరి యిళ్ళకొవని మనుషులు పెట్టుకోలేక పోతున్నారు ఒక న్యాయమూర్తిహరాత్తుగాదనిపోతేమేము, కొందరు న్యాయవాదులు కలసి దహనసంస్కారాలకు పూనుకొనవలసి వచ్చింది. అందరి పరిస్థితి యిలాంటిదనుకొని ప్రజలు భావించేలా మేము ఆర్థికంగా ఆరోగ్యంగా లేము' - జ్యూడిషియల్ అపీసర్స్ అసోసియేషన్ సభ్యుడొకరు ఆవేదనతో వాపించాడు

ఉన్నత స్థానాలలోవుండి తీర్పులు యిచ్చేవారు ఆందోళనకు నెట్టబడటం నేటి ఆర్థిక, సామాజిక పరిస్థితుల ప్రమాణానికి చిహ్నం

రాష్ట్ర అసోసియేషన్ హైదరాబాద్‌లో యీనెల 9 10 తేదీలలో సమావేశమై సమస్యలను చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నది

వాదనలను విని అలసిపోయే న్యాయమూర్తులు ప్రభుత్వం ముందు తమ కోర్కెలపై వాపిస్తున్నారు తీర్పులు యిచ్చేవారు ప్రభుత్వ తీర్పుకై ఎదురు చూస్తున్నారు!

యు. పి. జిల్లాపరిషత్ అధ్యక్ష ఎన్నికలలో కాంగ్రెస్‌కు 45 స్థానాలు

లక్నో, నవంబరు 7

'ఉత్తరప్రదేశ్ జిల్లాపరిషత్ అధ్యక్ష ఎన్నికల్లో' ఇప్పటికి ప్రకటించిన 54 స్థానాల్లో 45 స్థానాలను కాంగ్రెస్ కై వశం చేసుకుంది

14 మంది కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికయ్యారు సిండికేట్‌కు 2, భారతీయ లోక్‌దళ్‌కు 1 స్థానం దాగా ఆరుగురు ఇండిపెండెంట్లు నెగ్గారు

పశ్చిమ పరక్కాబాదులో కాంగ్రెస్ ఇండిపెండెంట్ అభ్యర్థులకు చెరొక స్థానం వచ్చింది. అలాహాబాద్, బుదాన్, బస్తీ బాందా, పరక్కాబాద్‌లో ఇండిపెండెంట్లు గెలిచారు

ఒంగోలులో ఆర్.టి.సి. కార్మికుల ప్రదర్శన

ఒంగోలు, నవంబరు 8

ఆర్ టి సి కేంద్ర యూనియన్ పిలుపు ననుసరించి ఒంగోలు డిపో డిస్ట్రిక్ట్ మేనేజరు, డివిజనల్ మేనేజర్ కార్యాలయాలముందు ఈనెల 7 వ తేదీన కార్మికులు ప్రదర్శనలు జరిపారు

ఈ సందర్భంలో కార్మికుల సుదీర్ఘంగా బ్రాంచి కార్యదర్శి శ్రీ కె మదనమోహన్ ప్రసంగించారు

ఆ తరువాత ఈ నెల 22 23, 24, 25 తేదీల్లో జరగబోవు నిరవధిక సమ్మెల మేరకు పని ఉద్యమాన్ని గురించి సహాయ కార్యదర్శి శ్రీ యం శేషయ్య కమిటీ సభ్యులు శ్రీ షేక్ మస్తాన్ ప్రభృతులు ప్రసంగించారు

మీగడతీసిన పాలు

ఎజయవాడ నవంబరు 7

విజయవాడలో త్వరలో మీగడ తీసిన పాలు లీటర్ 60 పైసలకు అమ్మేవద్దతిని ప్రవేశపెట్టబోతున్నారు ఎక్కువ పాలు కావలసిన వారు మిల్క్ పౌడర్ ఫ్యాక్టరీ చేర్స్ మేనేజరు (టెలిఫోన్ నెం 75241) తో సంప్రదించవచ్చునని ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ రామకృష్ణారావు నేడొక ప్రకటనలో తెలిపారు

నిప్పు రవ్వలు

"బ్రిటిష్‌వారి పాలనలోకూడా యిటు భూసంస్కరణలను పరిశీలించారు వంటి సిగ్గుమాలిన క్రూరత్వాన్ని చూడలేదు"

—నవంబరు 4 పాట్నాఘటనలపై జయప్రకాశ్, ఆంధ్రపత్రిక నవంబరు 6

— అదేపత్రికలో

ఆగస్టు విప్లవ వీరుడు అనవలసిన అసలైన మాట!

* * * *

'నేను ఇంకా బ్రతికే ఉండాలి గాని యిందుకు బాధ్యులైన వారిని తప్పకుండా శిక్షించి తీరుతాను

—అదే వ్యాఖ్యానంలో జయప్రకాశ్

పార్టీరహిత ప్రజాస్వామ్యం శిక్ష సహాత ప్రజాస్వామ్యమన్నమాట!

* * * *

'సర్వోదయ నాయకు

ప్రకటన

కొత్తగూడెం తాలూకా, కొత్తగూడెం కాలరీస్ వాస్తవ్యులు మా క్లయింటు లేటు పాలెపు దుర్గయ్యగారి భార్య జయమణిగారి సంతానాయి ప్రకారము సర్వ జనులకు తెలియజేయడమేమనగా, కొత్తగూడెం కాలరీసులో నున్న యింతవరకు లీజులోనున్న శ్రీ రామా టాకీసు 31-12-74 తేదీ నాటికి పూర్తి కాబడును గనుక తదనంతరము పరకు శ్రీ రామా టాకీసుపై ఎవరైనా వారాదేవిలు కల్పించినచో అట్టివాటికి మా క్లయింటు బద్దులు కారని యిందు మూలకముగ తెల్పడమైనది.

ఇట్లు,

(సం.) బి. లక్ష్మీనారాయణ
B A L L.B,
అడ్వకేటు
కొత్తగూడెం కాలరీస్.

సోషలిస్ట్ వ్యతిరేక శక్తుల ఉద్యమం

బీహార్ ఆందోళనపై శంకర్ దయాళ్ శర్మ విమర్శ

హైదరాబాద్, నవంబరు 7

ప్రస్తుతం బీహారులో జరుగుతున్న ఉద్యమం ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైనది కాదు సోషలిస్టు వ్యతిరేక శక్తులు పెద్ద కుట్ర"లో భాగంగానే ఈ ఆందోళన జరుగుతోంది అని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ యస్ డి శర్మ నేడిక్కడ అన్నారు

ఈ శక్తులే గతంలో గుజరాత్ ఆందోళనను నిర్వహించాయి ఇప్పుడు బీహార్‌లో నిర్వహిస్తున్నాయి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ఉద్యమాన్ని నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని ఆయనన్నారు

తనకు, శ్రీ బ్రహ్మానందరెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ ఏర్పాటుచేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

ఈ విషయంలో కాంగ్రెసువాదులు ప్రజలను చైతన్యపరచాలి కాంగ్రెసువాదులు సమైక్యంగా వుండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తూ 'మనం ఐక్యంగా వుంటే ఏ శక్తీ మనల్ని ఓడించలేదు" అని ఆయన నన్నారు

బీహార్ ఉద్యమం ప్రజాస్వామ్య వ్యతిరేకమైనది సామాన్య ప్రజలు, విద్యార్థులు, రైతులు కార్మికులు ఇందులో పాల్గొనటం లేదు నగరాలకు మాత్రమే ఈ ఉద్యమం పరిమితమై వుంది గత వ్యాపారుల ఆర్థికమద్దతుతో ఇది నడుపబడుతున్నది అని ఆయనన్నారు

ప్రస్తుత క్లిష్టపరిస్థితిని అవకాశంగా తీసుకొని సామాన్య ప్రజలను తప్పుత్రోవ పట్టించేందుకు ఈ శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని అయనన్నాడు.

తిరుగుబాటు అణచివేసినట్లు బొలీవియా ప్రభుత్వ ప్రకటన

లాపాజ్ (బొలీవియా), నవంబరు 7

బొలీవియా తూర్పు ప్రాంతంలో జరిగిన తిరుగుబాటు అణచివేసినట్లు బొలీవియా ప్రభుత్వం నేడొక ప్రకటనలో తెలియజేసింది అయితే రక్తపాతం జరిగినట్లు ఆ ప్రకటనలో తెలియజేయలేదు

లాపాజ్‌కి 130 కిలోమీటర్ల దూరంలో వున్న శాంతాక్రిజ్‌పై అదివత్యం సంహరించేందుకు అధ్యక్షుడు హ్యూగో బాంజర్ ఒక ప్రత్యేక సైనిక దళాన్ని తీసుకు వెళ్ళినట్లు, ఆ ప్రాంతంలో నేటి ఉదయం తిరుగుబాటు ప్రారంభమైందని కూడా ఆ ప్రకటన తెలిపింది

మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న బాంజర్ నియంతృత్వాధికారానికి వ్యతిరేకంగా, సైనిక, పౌర తిరుగుబాటు దారులు శాంతాక్రిజ్‌లోని సిటీ హాలును, పోలీసు స్టేషన్‌ను స్వాధీనం చేసుకున్నారు

అధ్యక్షుడు బాంజర్ శాంతాక్రిజ్ వెళ్ళినందున దేశంలో ఏర్పడిన అత్యయిక పరిస్థితుల దృష్ట్యా రాజ్యాంగం అమలు వాయిదా పడినట్లు అధికార ప్రతినిధి రేడియో లో ప్రకటించారు

తిరుగుబాటుకు యిద్దరు సైనిక అధికారులు, మాజీ ఆరోగ్యమంత్రి నాయకత్వం వహించినట్లు ప్రభుత్వం తెలిపింది

గత పదు నెలల్లోను మితవాద వర్గ నాయకుడు బాంజెర్ ప్రభుత్వంపై నేడు రెండవసారి తిరుగుబాటు జరిగింది గత జూన్ నెలలో ఒక సైనిక తిరుగుబాటు విఫలమైంది

పోలీసు కాల్పుల్లో ఒక యువకుడు మృతి

ఉత్తర బొంబాయిలో

బొంబాయి నవంబరు 8

గతరాత్రి ఉత్తర బొంబాయిలోని జోగేశ్వరి ప్రాంతంలో పోలీసులకు దిగిన రెండు గుండ్లను చెదరగొట్టడానికి పోలీసులు జరిపిన కాల్పుల్లో 20 సంవత్సరాల యువకుడు మృతిచెందాడు

